

# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

18 మే,2025 ఆదివారం పేజీలు:8

www.epaper.navabhoomi.in


## వసూళ్లు పాల్పడే కాంగ్రెస్ నాయకుడు

# కొలను హనుమంత్ రెడ్డి

### బిఆర్ఎస్ నాయకుల ఆరోపణ



- నిద్రమత్తు వీడి ప్రజల్లోకి రా...
- డబ్బులకు అమ్ముడు పోయొ నీవు
- మా ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి నీకు లేదు
- కుత్బుల్లాపూర్ ప్రజలు గుణపాఠం చేప్పక తప్పదు
- సీఎం రేవంత్ రెడ్డి మెప్పుకోసమే విమర్శలు
- ఎన్నికల తర్వాత బంజారాహిల్స్‌కు పరిగెత్తుతావు
- కుత్బుల్లాపూర్‌లో 3సార్లు ప్రజలనుంచి తిరస్కరించబడ్డ నీవు, మాట్లాడే అర్హత లేదు





**కుత్బుల్లాపూర్ - మే 17:(నవభూమి ప్రతినిధి)-** హన్మంత్ రెడ్డి నువ్వు, ఏమ్మేల్యే ముందు నిద్రమత్తు వీడి ప్రజా జీవితంలోకి రా ప్రజా సమస్యలు, మీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరు తెలుస్తుంది : బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈరోజు చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిపై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, జిహెచ్ఎంసికి చెందిన పలు డివిజన్ల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు పత్రికా ప్రకటనలో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల్లో డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తివి నీవా మా నాయకులు, కుత్బుల్లాపూర్ అభివృద్ధి కారకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని అని వారు ప్రశ్నించారు. ప్రజల ఆశీర్వాదంతో హ్యాట్రిక్ ఎమ్మెల్యే గా గెలుపొంది ప్రజల మన్ననలను అందుకున్న మా నాయకుడిని విమర్శించే స్థాయి నీది కాదు అని, అలాగే మూడు సార్లు ప్రజల చేత చీత్కారానికి గురైన నీవా అనేది హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలుపొందిన చరిత్ర మా నాయకుడిదైతే, హ్యాట్రిక్ లూజర్‌గా పేరుతెచ్చుకున్న చరిత్ర నీది. కాంగ్రెస్ అనాలోచిత, అరాచక పాలనపై సుప్రీమ్ కోర్ట్ మొట్టికాయలు వేయడంపై మా ఎమ్మెల్యే అన్నవి వాస్తవం కదా., కంచె, గచ్చిబౌలి భూముల వ్యవహారంలో మీ కాంగ్రెస్ పాలకులు చేసిన దమనకాండ నిజం కదా. ఏది నిజం కాదు. ఎక్కడ పడితే అక్కడ వసూళ్లకు పాల్పడుతూ నీవు, నీ పార్టీ నాయకులను ప్రజలు ఎన్ని చీవాట్లు పెట్టినా, ఎన్నిసార్లు తిట్టినా మీలో కానీ, మీ నాయకత్వంలో మార్పు రాలేదు. 2018 ఎన్నికల్లో నీవు డబ్బులకు అమ్ముడుపోయింది వాస్తవం కాదా అక్రమార్జనే ధ్యేయంగావసూళ్లకు పాల్పడే నీవా . అను నిత్యం ప్రజా సంక్షేమం కోసం పనిచేసే మా నాయకుడిని అనేది.నిద్రమత్తు వీడి ప్రజా జీవితంలోకి వచ్చి చూడు. ప్రజా సమస్యలు, మీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరు కనపడుతుంది. ప్రజా సంక్షేమం గురించి కనీసం అవగాహన లేదు నీకు, ఒక విషయ పరిజ్ఞానం లేదు, అవగాహనతో మాట్లాడు, లేదంటే కుత్బుల్లాపూర్ ప్రజలే నీకు సరైన సమాధానం చెబుతారు రాజకీయ మనుగడ కోసం, మీ పార్టీ పెద్దలు, రేవంత్ రెడ్డి మెప్పు కోసం వెంపర్లాడేడి నీవు. తెలంగాణ ప్రజలు, కుత్బుల్లాపూర్ ప్రజలు నిండు మనసుతో గెలిపించారు గనుకే మా ఎమ్మెల్యేకి రాష్ట్రంలోనే భారీ మెజారిటీతో గెలిపించారు. డిల్లీ పెద్దల మెప్పుకోసం రాజకీయాలు చేసేది నీవు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రశ్నించే దమ్ము లేదు. అడ్డగోలు హామీలతో ఎన్నికల్లో ప్రజలను మోసం చేసి ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా మహిళలకు ఇస్తామన్న తులం బంగారం హామీ ఏమైంది. కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ పరిస్థితి ఏమిటి..? వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్ పరిస్తితి ఏంటి., మహిళలకు నెలా నెల ఇస్తామన్న 2,500/- రూపాయలు, విద్యార్థినులకు ఇస్తామన్న స్కూటీలు ఇంకెప్పుడు ఇస్తారు. ఎన్నికలు ముగిసి మీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరన్న కావస్తున్న ఎన్నికల ముందు దరఖాస్తు చేసుకున్న సీఎంఆర్ఎఫ్ చెక్కుల పరిస్థితి సంగతేంటి, కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడుతున్న అవస్థలు తెలుసుకునే సోయిలేదు. వీటిపై మాట్లాడేఆలోచన అస్సలే లేదు నీకు. ఆరు నెలలుగా కుత్బుల్లాపూర్ తహసీల్దార్ సెలవులపై వెళ్ళాడు. అధికారి లేక ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తుదారులు పడుతున్న అవస్థలు కనబడడం లేదా...? కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అని చెప్పుకునే నీవు ,ఈ సమస్యపై ఆటు ముఖ్య మంత్రిని గానీ, ఇంచార్జి మంత్రినిగానీకలిసి సమస్య పరిష్కరించిన పాపాన పోలేదు. నీవా మా నాయకుడిని అనేది. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పనిచేసేది మా పార్టీ, మా నాయకులు. మాకు తెలంగాణ ప్రజల ఆశీర్వాదం మెండుగా ఉంది. కనీస గౌరవం, ఇంగిత జ్ఞానం, ప్రోటోకాల్ తెలియకుండా ప్రారంభోత్సవాల పేరుతో హైరానా చేసే నీవా మా ఎమ్మెల్యేని అనేది. సరిగ్గా ఎన్నికలకు ఒక నెల ముందు నువ్వు ప్రజల్లో కనిపిస్తావు. ఎన్నికలు అయిపోగానే బంజారా హిల్స్‌కి ఎగిరిపోతావ్. కానీ పదవితో సంబంధం లేకుండా ఇక్కడే ఉంటూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేసే నాయకులు మా ఎమ్మెల్యే కాంగ్రెస్ పాలన, సీఎం పనితీరుపై మీ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ తప్పు పట్టారు.మీ ప్రభుత్వ తీరుపై ప్రజల్లోకి వచ్చి అడగండి. ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. మీ పార్టీ మంత్రే మా మంత్రులం కమిషన్లు తీసుకుంటున్నారని సభాముఖంగా అన్నారు. కమిషన్లు లేనిదే ఏ ఫైల్ ముందుకు కదలదు అని చెప్పిన విషయాన్ని మా ఎమ్మెల్యే ప్రస్తావిస్తే అందులో మీ కొచ్చిన సమస్య ఏంది తప్పును ప్రశ్నించడం తప్పా.

## మా ప్రభుత్వంలో మహిళా సంఘాలకు

# ప్రోత్సాహం

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్** దేశాన్ని గెలిపించిన శక్తి మహిళలదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇండియా, చైనా యుద్ధం జరిగినపుడు, 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం జరిగిన సమయంలోనూ ఇందిరమ్మ మహిళా శక్తిని ప్రపంచానికి చాటారని గుర్తుచేశారు. ఇవాళ(శనివారం) జూబ్లీహిల్స్? జేఆర్?సీ కన్వెన్షన్‌లో వి హబ్ విమెన్? యాక్సిలరేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమం ఆవరణలో స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. మహిళా శక్తిని కాంగ్రెస్ ఎప్పుడూ తక్కువ అంచనా వేయలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు.

దేశానికి మహిళలు ఆదర్శం మహిళా శక్తి దేశానికి అండ అని నిరూపించినా ఘనత కాంగ్రెస్‌దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తికి చేయూతనిచ్చే చాలా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి మహిళలకు ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నజరానా అందించారని గుర్తుచేశారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తోందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ఆడబిడ్డలకు అప్పగించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

**మహిళా సంఘాలకు భరోసా..**

‘విద్యార్థుల యునిఫార్మ్ కుట్టుపనిని మహిళా సంఘాలకు అప్పగించి వారికి భరోసా అందించాం. వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాలను చేసేందుకు మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నాం. అదానీ, అంబానీలకు పరిమితమైన వ్యాపారాలను మహిళలు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. శిల్పారామంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు స్టాల్స్‌ను కేటాయించాం. ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పురోగతి సాధిస్తుందని మేం నమ్ముతున్నాం. స్వయం సహాయక సంఘాల సభ్యుల సంఖ్యను కోటికి పెంచుకోవాలని కోరుతున్నా. మీ రేవంతన్నగా మీకు ప్రోత్సాహం అందిస్తాం’ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

**ఆర్థిక క్రమశిక్షణ మా ఆడబిడ్డల సొంతం..**

‘దేశంలో రూ.16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టి దేశం విడిచి వెళ్లారు. కానీ ఆడబిడ్డలకు అప్పు ఇస్తే.. ఒక్క రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తున్నారు. ఆర్థిక క్రమశిక్షణ మా ఆడబిడ్డల సొంతం. ఇప్పటికే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని మహిళలకు అప్పగించాం. మీరు సమర్థవంతంగా నిర్వహిస్తే అవసరమైతే మరో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్పత్తి చేసిన వాటినే రాష్ట్రానికి వచ్చే అతిథులకు బహుమతులుగా అందిస్తున్నాం. తెలంగాణ ఆడబిడ్డలను ప్రోత్సహించడమే మా ప్రభుత్వ విధానం. పట్టణ ప్రాంతాల్లోని మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నా. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం’అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.తరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ పోలీసులకు సీఎం అభినందనలు

**హైదరాబాద్, మే 17:** హైదరాబాద్ పోలీసులకు అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో తెలంగాణ పోలీస్ నెంబర్‌లో నిలవడం గర్వంగా ఉందన్నారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం తన కలలను సాకారం చేస్తున్న పోలీసులకు ఎప్పుడు మద్దతుగా ఉంటానని స్పష్టం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఎక్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ పోస్ట్ చేశారు. వివిధ రంగాల్లో ప్రపంచానికి తెలంగాణ రోల్ మోడల్ గాఉండాలన్నది నా ఆకాంక్ష. మాదకద్రవ్యాల నియంత్రణలో 138 దేశాలతో పోటీ పడి ఈ రోజు తెలంగాణ పోలీస్ ప్రపంచంలో నెంబర్ వన్ స్థానాన్ని సాధించడం గర్వంగా ఉంది. ఈ ఘనతను సాధించిన హైదరాబాద్ నార్కొటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చీఫ్ సీవీ ఆనంద్‌కు, ఆయన బృందానికి నా ప్రత్యేక అభినందనలు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం నేను కంటున్న కలలను సాకారం చేయడానికి కృషి చేస్తున్న ప్రతి పోలీస్‌కు నేను మద్దతుగా ఉంటాను అంటూ సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. కాగా.. హైదరాబాద్ పోలీసులకు అరుదైన గౌరవం లభించింది.

# యువత అంబేద్కర్ దారిలో నడువాలి

## అంబేద్కర్ చరిత్ర ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్



**ఉమ్మడి మహబూబ్ నగర్ మే 17(నవభూమి బ్యూరో):** గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో ఈ నెల 20 న పెద్ద ధన్వాడ గ్రామంలో అంబేద్కర్, జ్యోతిరావు పూలేల విగ్రహావిష్కరణ కార్యక్రమ గోడపత్రికలు ఆవిష్కరించి, మహనీయుల అడుగుజాడలలో నడవాలనీ యువతకి సూచించడం జరిగింది, అంబేద్కర్ చరిత్ర ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్ యువతను అవేర్నెస్ చేయడం జరిగింది

# ప్రజా సేవకులు సాయిని ప్రసాద్ నేత జన్మదిన వేడుక







**జన్నారం, నవభూమి :-** ఎస్ సి టి రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత 30వ జన్మదిన వేడుక శనివారం ఘనంగా జరిగింది . ప్రజా సేవకులు నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తి విజనరీ ఉన్న నాయకులు ప్రసాద్ నేత అని ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రతి ఒక్కరు ఆకాంక్షించారు ఆయన సేవలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని విద్యావంతుడు యువకుడు ఆయన ఆధ్వర్యంలో ఎంతోమందికి సహాయ సహకారాలు అందించారని ఆయన జన్మదినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురు ఆయన సేవలను కొనియాడారు

# జూలూరుపాడులో జాబ్ మేళాను జయప్రదం చేయండి

**జూలూరుపాడు, మే 17 (నవభూమి ప్రతినిధి)-** మండల కేంద్రంలో ఐటీసీ మరియు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ బుధవారం జాబ్ మేళా జరగనుందని నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని వినియోగించు కావాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కరుణాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# సింగరేణి విజిలెన్స్ పెండింగ్‌లో ఉన్న మారు పేర్ల సమస్యలను పరిష్కరించాలి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి-** సింగరేణి విజిలెన్స్ పెండింగ్ లో ఉన్న మారు పేర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం,సింగరేణి సంస్థలను ఏఐఎఫ్ టియూ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి జి అంజయ్య, కార్యదర్శి ఎం పోచమల్లు డిమాండ్ చేశారు.శనివారం శ్రీరంపూర్ ఏరియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సింగరేణి సంస్థల్లో గత కొన్ని దశాబ్దాల నుండి మారుపేర్ల మీద పని చేస్తున్న వేలాది మందికి తమ పేర్లను మార్చుకునే అవకాశం కల్పించడంలో యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. ఎన్నోసార్లు మారు పేర్ల సమస్యను యజమాన్యం దృష్టికి తీసుకొచ్చినప్పటికీ దాటవేసే ధోరణి అవలంబిస్తూ ఎప్పటికప్పుడు విషయాలను పక్కదారి పట్టిస్తుందని అన్నారు. తండ్రి ఉద్యోగాలు రాక ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పించక కుటుంబాల పోషణ గడవక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.గత కెసిఆర్ ప్రభుత్వం మారు పేర్లల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి పరిష్కరించలేకపోయింది ఎన్నికలకు ముందు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు పరిష్కరించలేకపోయిందని అన్నారు.సమస్యల పరిష్కారం కోసం మారుపేర్ల బాధిత కుటుంబాలు శాంతియుతంగా సింగరేణి వ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహిస్తూ,సింగరేణి ఏరియా ల అధికారులకు,కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు సింగరేణిలో గెలిచిన కార్మిక సంఘాల నాయకులకు మారుపేర్ల సమస్యలు పరిష్కరించాలని పలు మార్లు వినతి పత్రాలు సమర్పించిన ప్రయోజనం లేదని అన్నారు.తండ్రి ఉద్యోగాలు రావని మనస్థాపానికి గురై ఇద్దరు



యువకులు చనిపోవడం జరిగింది అయినా పరిష్కారం లేకపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మానవత్వ కోణంలో ఆలోచించి మారుపేర్ల బాధిత కుటుంబాలను ఆత్మహత్యల నుండి కాపాడాలని, వెంటనే విజిలెన్స్ లో ఉన్న మారుపేర్ల సమస్యను పరిష్కరించాల డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం ఉపాధ్యాయులు తమ బోధనను నూతన సాంకేతికతతో నవీకరించుకోవాలి

- సమాజాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర కీలకం
- తాను అభివృద్ధి చేసుకుంటూ బోధన చేస్తేనే విద్యార్థుల్లో గుణాత్మకమైన మార్పు సాధ్యమవుతుంది
- సామర్థ్యాల పెంపునకు ప్రభుత్వం నిర్వహిస్తున్న శిక్షణలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలి
- పాఠశాల స్థాయికి తీసుకెళ్లి విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధనకు కృషి చేయాలి
- గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

**ఉమ్మడి మహబూబ్ నగర్ మే 17(నవభూమి బ్యూరో):** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం ఉపాధ్యాయులు తమ బోధనను నూతన సాంకేతికతతో నవీకరించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఉపాధ్యాయులకు తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో విద్యా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన 5 రోజుల జిల్లా స్థాయి సామర్థ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం -2025 లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిగా తనను తాను అభివృద్ధి చేసుకుంటూ బోధన చేస్తేనే విద్యార్థుల్లో గుణాత్మకమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. సామర్థ్యాల పెంపుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న శిక్షణలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని, వాటిని పాఠశాల స్థాయికి తీసుకెళ్లి విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధనకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్) బోధించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ)ని ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ తరహా ఎఐ ఆధారిత పద్ధతులను ప్రభావవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులతో సంభాషించి వారి బలహీనతలను గమనించి, అవసరమైన మార్గదర్శనం అందిస్తూ వారి విద్యాభివృద్ధికి సహాయం చేయాలన్నారు. విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాలు, సంభాషణ సామర్థ్యాలను మెరుగుపర్చడంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పదవ తరగతి ఫలితాల్లో జోగులాంబ గద్వాల జిల్లా 91.74 ఉత్తీర్ణత శాతం సాధించి రాష్ట్రంలో 26వ స్థానాన్ని దక్కించుకుందని తెలిపారు. గత సంవత్సరం 81.38%తో 32వ స్థానంలో ఉన్న జిల్లా,ఈ ఏడాది 10.36 శాతం అభివృద్ధితో 26వ స్థానానికి చేరడం గర్వకారణమని తెలిపారు. ఈ విజయంలో పాత్రవహించిన ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం కలెక్టర్ సెల్ఫీ స్టాండ్ వద్దకు వెళ్లి ఉపాధ్యాయులతో కలిసి సెల్ఫీ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ గని, ప్రధానోపాధ్యాయులు వెంకట్ నర్సయ్య,కో ఆర్డినేటర్ ఎస్తర్ రాణి,స్కూల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.





# తాలూ, తరుగుతో సతాయిస్తే ఊరుకునేది లేదు

- ధాన్యం సేకరణ జరిగిన వెంటనే రైతుకు రషీద్ తప్పకుండా ఇవ్వాలి
- బకాయి పడ్డ రైస్ మిల్లర్లు వెంటనే బకాయి మొత్తాన్ని చెల్లించాలి
- కాదు కూడదంటే కఠిన చర్యలు తప్పవు
- సమీక్ష సమావేశంలో మంత్రి జూపల్లి







**వనపర్తి మే (నవభూమి ప్రతినిధి):** వరి కొనుగోలు కేంద్రంలో తూకం చేసినప్పుడే తాలు, తరుగుతో కలుపుకొని ఎన్ని క్వింటాళ్ల ధాన్యం తూకం చేశారో రైతుకు రశీదు ఇవ్వాలని నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేది లేదని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు. శనివారం సాయంత్రం వనపర్తి పట్టణంలోని కల్యాణ సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి అధ్యక్షతన వరి ధాన్యం కొనుగోలు, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు పై సమీక్ష సమావేశం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి పాల్గొని సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశం ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ గత రబీ సీజన్ లో 90 వేల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం రబీ లో 3.90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి అయినట్లు తెలిపారు.

అత్యధిక స్థాయిలో ఉత్పత్తి అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు డబ్బులు ఇవ్వడంలో ట్రాన్స్పోర్ట్, మిల్లర్ల సమస్య ఉన్నట్లు స్పష్టమవుతుందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన తర్వాత సరైన తేమ, తాలు చూసి ఎన్ని క్వింటాళ్ల ధాన్యం ఉందో కొనుగోలు కేంద్రంలోనే రైతుకు రశీదు ఇవ్వాలని అంతే తప్ప రైతు ఎట్టి పరిస్థితుల్లోనూ మిల్లుకు వెళ్లారని ఆదేశించారు. మిల్లర్లు వారి మిల్లు వద్ద ఆగి ఉన్న లారీలను ఉదయం లోగా దించుకొని లారీలను పంపించాలన్నారు. ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ వద్ద ఒక్కొక్కరి దగ్గర 50 లారీలు ఉండాల్సి ఉండగా సరిపడ లేకపోవడంతో రైతులకు ఇబ్బందులు ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా వడ్లు మిల్లు వద్దకు వెళ్లిన తర్వాత తరుగు తీయడానికి ఒప్పుకుంటేనే దించుకుంటామని రైతులకు ఇబ్బందులు పెట్టడంతో లారీలు సకాలంలో అన్లోడ్ కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు చేసిన వడ్లకు ట్రక్ షీట్ నమోదు అయిన దానికి పొంతన లేదని స్పష్టం చేశారు. వరి కొనుగోలు విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యమైన సమీక్ష సమావేశానికి ఐకెపి నిర్వాహకులు, పిఎసిఎస్ నిర్వాహకులు, ఏఈఓ లు, కాంట్రాక్టర్లు అందరూ రాకుండా కొందరే రావడం పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షా కాలం వచ్చేస్తుందని రైతులు కష్టపడి పండించిన ధాన్యం వర్షంలో తడిచి నష్టపోకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. 700 కోట్ల రూపాయల బకాయి పడ్డ మిల్లర్లు వెంటనే బకాయిలను చెల్లించాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు.

స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ కొంతమంది మిల్లర్లు కావాలని తరుగు పేరుతో రైతులకు ఇబ్బందులు పెడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. ఏ రైతు కూడా పొట్టు అమ్ముకొని బతకాలని కోరుకోరని అందువల్ల రైతులకు ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు. రైతు ఎట్టి పరిస్థితుల్లో మిల్లుకు వెళ్ళవద్దని కొనుగోలు కేంద్రంలోనే రసీదు తీసుకోవాలని సూచించారు.

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనేందుకు సిద్ధంగా ఉందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో 1.76 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు చేసిన వడ్లకు రూ. 274 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. మరో 80 నుంచి లక్ష టన్నుల వడ్లు మార్కెట్ కు వచ్చే అవకాశం ఉందన్నారు. ట్రాన్స్పోర్ట్ అధికారి సహకారంతో 500 లారీలు ధాన్యం సరఫరాకు పెట్టుకోవడం జరిగిందని, రాబోయే 8 రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. ట్రాన్స్పోర్ట్, మిల్లర్ల సమస్య పై అధికారులు దృష్టి సారించే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు.

అనంతరం ఇందిరమ్మ ఇళ్లపై కూడా సమీక్ష నిర్వహిస్తూ మొదటి విడతలో పైలెట్ ప్రాజెక్టుగా 1208 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 116 ఇళ్ళు బేస్మెంట్ వరకు పూర్తి చేయడం వల్ల వాటికి డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. రెండవ విడతలో నియోజకవర్గానికి 3500 ప్రకారం జిల్లాలో 5825 ఇళ్ళు కట్టడానికి లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. రెండవ విడతలో గ్రామస్థాయిలో దరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. పరిశీలన పూర్తి అయ్యాక ఇంచార్జి మంత్రి ఆమోదం పొందినవి గ్రామ సభలో ప్రచారం చేసి లబ్ధిదారులను ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో డి.సి. సి బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదినీ రెడ్డి, పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్లు రామకృష్ణారెడ్డి, విజయ వర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, మదనాపూర్, కొత్తకోట మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్ లు, డీఆర్డిఒ ఉమాదేవి, హౌసింగ్ పిడి పర్వతాలు, తహసిల్దార్, ఎంపీడీఓ లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, మిల్లర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరం పాటుపడదాం

- శాంతి భద్రతల పరిరక్షణలో వనపర్తి నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందుండాలి
- తను అన్ని విధాల సహకరిస్తా
- వనపర్తి పట్టణంలో, వనపర్తి మండలంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు తనవంతుగా 20 లక్షల రూపాయలు ప్రకటన
- వనపర్తి పట్టణంతో పాటు, పెబ్బేర్ పట్టణానికి సైతం మరో సర్కిల్ కార్యాలయం
- వనపర్తి పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు కృషి
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**వనపర్తి మే (నవభూమి ప్రతినిధి):** ప్రతి ఒక్కరం కలిసి పనిచేస్తూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడదామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో నూతన డిఎస్పీ కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ ఆదర్శ సురభి, ఎస్పి రావుల గిరిధర్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. గతంలో మర్రికుంటలోని ఒక అద్దె భవనంలో కొనసాగే డిఎస్పి కార్యాలయం శనివారం వనపర్తి ఆర్డిఓ కార్యాలయం పక్కన గల డిఎస్పీ కార్యాలయ సొంత భవనాన్ని పునరుద్ధరించుకొని పునః ప్రారంభించుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో వనపర్తి నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందుండాలని అందుకు తను అన్ని విధాల సహకరిస్తారని పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలో, వనపర్తి మండలంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు తనవంతుగా 20 లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. వనపర్తి పట్టణంతో పాటు, పెబ్బేర్ పట్టణానికి సైతం మరో సర్కిల్ కార్యాలయం, వనపర్తి పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నేరాలు, దొంగతనాలు ఇతరత్రా సంఘ వ్యతిరేక కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అణిచివేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా పోలీసు వ్యవస్థ వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనటి కృష్ణయ్య, డిఎస్పీ వెంకటేశ్వర్లు కొత్తకోట సిఐ రాంబాబు, వనపర్తి సిఐ కృష్ణయ్య, ఎసైలు, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు







## కోటి రూపాయల ప్రమాద భీమా అందజేత



**రామకృష్ణాపూర్-నవభూమి-** పట్టణానికి చెందిన కమిషెట్టి కిరణ్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించాడు. మృతుడు కాసిపేట 2 గని కి చెందిన సింగరేణి ఉద్యోగి.ఎలాంటి భీమా ప్రీమియం చెల్లించకుండా కేవలం సింగరేణి ఎస్ బిఐ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ఎస్ బిఐ సాలరీ అకౌంట్ లో మెయింటైన్ చేసినందుకు కోటి రూపాయల భీమా మంజూరు చేయడం జరిగింది. ఇట్టి చెక్ ను నామిని మృతుని భార్య కొమిశెట్టి కోమల కు వారి కుటుంబ సభ్యులకు శనివారం పట్టణ ఎస్ బీఐ బ్రాంచ్ ఆవరణలో మంచిర్యాల ఎస్ బిఐ రీజినల్ మేనేజర్ రితేష్ కుమార్ గుప్త,ఆర్బిఓ సివిఈ చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ మూర్తి అందజేశారు.ఈ కార్యక్రమం లో బ్రాంచ్ మేనేజర్ గుగులోత్ గోపాల్, బ్యాంక్ స్టాఫ్ ప్రశాంత్,రామ కార్తిక్, వెంకటేశ్. రాజేంద్ర ప్రసాద్ ,చందు, రమాదేవి పాల్గొన్నారు.

## తూముకుంట గ్రామ రైతులకు చెరువు నుండి వండ్రు మట్టిని పొలాలకు కొట్టుకోవడానికి అధికారులు అనుమతులు ఇవ్వాలి



**వీపనగండ్ల మే 18 నవభూమి -** వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో ఒండ్రు మట్టిని చెరువు నుండి రైతులు పొలాలకు ట్రాక్టర్లను ఏర్పాటు చేసి తరలించుకుంటుంటే స్థానిక మండల అధికారులు నిలిపివేయడం జరిగిందని తూముకుంట రైతులు లోకా రెడ్డి, రాజు రెడ్డి సామి రెడ్డి, మైబూస్, మంగ దొడ్డి శేఖర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, రైతుల అవసరం కోసం పొలం సాగు చేసుకోవడానికి చెరువు నుండి వండ్రు మట్టిని తరలిస్తుంటే స్థానిక అధికారులు తరలించొద్దని ట్రాక్టర్లను నిలిపివేశారు. ఇదే ఓంకార స్వామి గుట సమీపం నుండి ఓకే ఆన్లైన్ అనుమతితో రోజుకు మూడు ట్రిప్పులకు పైగా తరలిస్తున్న ఇసుక అక్రమార్కులపై చర్యలేవి, వండ్రు మట్టిని చెరువు నుండి తరలిస్తే అధికారులు వచ్చి నిలిపివేశారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన స్థానిక అధికారులు స్పందించలేదని అన్నారు. తక్షణమే రైతులకు వండ్రు మట్టిని పొలాలకు రైతులు తరలించుకోవడానికి స్థానిక అధికారులు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనుమతి ఇవ్వకపోతే స్థానిక కార్యాలయాల ముందు నిరసన దీక్షలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మీసాల వెంకటస్వామి, కురుమూర్తి,హనుమంత్ రెడ్డి,రామకృష్ణ, ట్రాక్టర్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

**ఎర్రుపాలెం, నవభూమి, మే17 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు స్వామివారు, అమ్మవార్లు ముత్యాల కవచ అలంకారరూపంతో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధానఅర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పంచామృతా లతో సర్వాంగ అభిషేకం నిర్వహించారు. స్వామివారికి అమ్మవార్లకు నిత్యకళ్యాణం లో భాగంగా ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో నిత్యకల్యాణ మును అంగరంగవైభవంగా నిర్వహించా రు.భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించు కున్నారు.మహిళ భక్తులు పొంగళ్ళు చేసి స్వామి వారికి నివేదన సమర్పించారు.

# జీవో నెంబర్ 3ని పునరుద్ధరించాలి

- గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్



**వాజేడు మే 17 నవభూమి:-** భద్రాచలం ఐటిడిఏ ముట్టడికి 31వ తేదీన నిరుద్యోగ యువత తరలి రావాలని పిలుపు గత ప్రభుత్వం తరహాలో అదివాసులకి అన్యాయం చెయ్యొద్దని ఆదివాసుల పక్షాన జివో నెంబర్ 3 పై రివ్యూ పిటిషన్ ప్రభుత్వం వెయ్యాలని జీవో నెంబర్ 3 రద్దు చేసి ఏజెన్సీలో యువతి, యువతకు తీరని అన్యాయం జరిగిందని, గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు బయట ప్రపంచం పోకడలకు చాలా దూరంగా ఉన్న ఏజెన్సీ ప్రాంతాల్లో జనజీవన శైలి పూర్తి భిన్నంగా ఉంటుందని అన్నారు.ఆదివాసీ సమాజం చదువు ఇతర మౌలిక సదుపాయాలు నేటికీ అంతంత మాత్రమే అందుతున్నయని అన్నారు.1986లో జీవో నెంబర్ 275 ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి ప్రభుత్వం ఏజెన్సీలో ఉద్యోగాలు గిరిజనులకే 100% రిజర్వేషన్ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తే. 1989లో ట్రైబ్యునల్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసి,1998 సుప్రీంకోర్టు తీర్పుతో రిజర్వేషన్లు నిలిచిపోయాయని తెలిపారు.అయితే 2000 సంవత్సరం నాటి ప్రభుత్వం అదే తరహాలో జీవో నెంబర్ 3 ద్వారా మళ్లీ 100% రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చి ఆదివాసుల అభివృద్ధికి అనాడు ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం ఎంతో మేలు చేసిందని గుర్తుచేశారు,అలాగే ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు అభివృద్ధి చెందితే ప్రశ్నించే తత్వం వస్తుందని గ్రహించిన గిరిజనేతరులు దీనిపై మళ్లీ కోర్టును ఆశ్రయించి ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే గిరిజనేతరులకు అన్యాయం జరుగుతుందంటూ వాదనలు వినిపించారని,దీంతో జీవో నెంబర్ 3 ని రద్దు చేయడం జరిగిందని తెలిపారు.దీనిపై జ్యుడీషియల్ రివ్యూ చేసే హక్కు కూడా ఉందని కోర్టు చెప్పిన,గిరిజన హక్కులను కాపాడడంలో రాష్ట్ర ప్రభుత్వ ఫెయిల్ అయిందని అసహనం వ్యక్తం చేశారు.ఆదివాసి యువతకు అంతో ఇంతో ఉపాధి కల్పిస్తూ జీవో నెంబర్ 3 విషయంలోనూ తెలంగాణ ప్రభుత్వంలో 2020లో జీవో నెంబర్ 3 రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు వస్తే,దాని పునర్ధారణ కోసం గత ప్రభుత్వం కోర్టులో ఒక్క రివ్యూ పిటిషన్ వేసిన దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.మే 31న భద్రాచలం ఐటిడిఏ ముట్టటి కార్యక్రమం చేయబడుతున్నామని ఈ కార్యక్రమానికి నిరుద్యోగ యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# సమాజ సేవలో పిసిఆర్ సేవలు అమోఘం

- వేసవి తాపనికి చలివేంద్రం ఏర్పాటు
- యువ క్రీడాకారులకు కిట్ల అందజేత
- పేద కుటుంబాల శుభకార్యాలకు ఆర్థిక సహాయ సహకారాలు
- నూతన ఆలయ నిర్మాణాలకు ఆర్థిక చేయూత
- వందలాది పేద కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పాటు
- ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది కుటుంబాలకు భరోసా
- ఏ సమయాల్లో ఆపద వచ్చిన కొండంత ధైర్యం పిసిఆర్
- పాఠ్యపుస్తకాలు బ్యాగులు పంపిణీ
- రంజాన్, క్రిస్టమస్, తదితర పండగలకి ప్రత్యేక కార్యక్రమాలు



**జన్నారం, నవభూమి :-** అన్ని ధర్మాల్లో కెల్లా మానవ ధర్మం ఎంతో అత్యుత్తమమైనదని పేర్కొంటారు.నీవు నీకోసం జీవించు నీ పేరు నీతోనే ఉంటుంది... నీవు జనం కోసం జీవించు నీ పేరు జనంలో శాశ్వతంగా ఉంటుంది.మహాత్ములు చెప్పిన సూక్తితో ప్రజాసేవల్లో దూసుకు వెళ్తుంది పిసిఆర్( పూర్ణచంద్రావు ) ఫౌండేషన్ రాజకీయాలకు అతీతంగా సమాజంలో సేవలే పరమావధిగా ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తూ పేదల కుటుంబాల్లో చిరుదివ్వలు నింపుతుంది. పూర్ణచంద్రావు రాష్ట్రంలో పేరు ప్రఖ్యాతలు ఉన్నా వ్యక్తి ప్రముఖ వ్యక్తులతో పరిచయాలు ఉన్న ప్రజలతో సమయం కేటాయిస్తూ వారి ఇబ్బందులను బాధలను కొంతవరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయ సహ కారాలు అందిస్తున్నార . రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థిక సహాయ సహకారాలు శుభకార్యాలకు ఆర్థిక చేయూత యువకులకు పలు నూతన ఆలయాల నిర్మాణాలకు సహాయ సహకారాలు అందించడం, విద్యార్థులకు బ్యాగులు పుస్తకాలుపంపిణి, ఆపద సమయంలో ఎమర్జెన్సీ వైద్యం తదితర సమస్యలను ప్రత్యక్షంగా పరోక్షంగా తీరుస్తూ ప్రజలకు కొండంత ధైర్యం అందిస్తున్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ అర్హులైన వారికి పేద వర్గాల వారికి పూర్ణ చంద్ర రావు ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందిస్తూ సమాజానికి సేవలే ధ్యేయంగా కష్టపడి పనిచేస్తున్నారు. అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతున్నారు. పూర్ణ చంద్ర రావు అంకుటిత దీక్ష ఆయన క్రమశిక్షణ నిబద్ధత గల వ్యక్తి అని ఆయన సేవలు ఎంతో అమోఘమని పలువురు చెబుతున్నారు










# హద్దు మీరుతున్న ఆర్ఎంపీల వైద్యం

- రాజుపేటలో శంకర్ దాదాలు
- విచ్చలవిడిగా యాంటీబయోటిక్స్ వినియోగం
- ప్రైవేట్ హాస్పిటల్స్‌తో కమిషన్ దందాలు
- జిల్లా వైద్యాధికారుల అరకొర దాడులు
- ఆర్ఎంపీ, పీఎంపీల వ్యవస్థపై ఫోకస్












**మంగపేట, మే 17(నవభూమి ):** పల్లెల్లో ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది ఆర్ఎంపీ డాక్టర్లే. దేవుళ్లను ఎంతగా నమ్ముతారో అంతకన్నా ఎక్కువగా గ్రామాల్లో ఆర్ఎంపీలను నమ్ముతారు. కుటుంబంలో ఎవరికీ ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఆర్ఎంపిల దగ్గరకు పరుగెత్తుకుని వెళ్తారు. అయితే ఆ గుడ్డి నమ్మకమే ఆర్ఎంపీ డాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తుండగా కొన్నిసార్లు రోగుల ప్రాణాల మీదకు తెచ్చిపెడుతుంది. మంగపేట మండలంలోని పలు పల్లెల్లో ఆర్ఎంపిల క్లినిక్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండగా ఓ తెలుగు సినిమాలో చూసినట్లు అర్హత లేని శంకర్ దాదా ఎంబీబీఎస్ డాక్టర్లు ఇంజక్షన్ల దగ్గర నుండి మొదలుకొని సున్తి వంటి చిన్నపాటి ఆపరేషన్లు వరకు ఎంచక్కా చేసేస్తున్నారు. మరికొందరు అదే క్లినిక్ కు అనుబంధంగా మెడికల్ షాప్స్, పాథాలజి లాబ్స్ నిర్వహిస్తూ రోగ నిర్ధారణ పరీక్షలు చేసేస్తున్నారు.

**విచ్చలవిడిగా యాంటీబయోటిక్స్ వినియోగం**

మంగపేట మండలం రాజుపేటలో కొందరు ఆర్ఎంపీ డాక్టర్లు యాంటీబయోటిక్స్‌తో పాటు స్టెరాయిడ్స్ వంటి వాటిని రోగులకు ఇస్తున్నారు అనేది బహిరంగ రహస్యమే. స్పెషలైజేషన్ చేసి అన్ని అర్హతలు ఉన్న డాక్టర్లు మాత్రమే రాయాల్సిన మందులను గ్రామాల్లో ఆర్ఎంపీలు రెఫర్ చేయడం ఆందోళన కలిగిస్తుంది. అంతటితో ఆగని కొందరు ఆర్ఎంపీలు అర్హత లేకున్న ప్రిస్క్రిప్షన్ రాయడంతో పాటు ప్రథమ చికిత్సకు వచ్చే రోగులకు ఇంజక్షన్లను ఇస్తున్నారు. ఆర్ఎంపీ ల దగ్గరికి వచ్చిన వారి ఆరోగ్య స్థితిపై పూర్తి అవగాహన లేకుండా ఇస్తున్న మందులు భవిష్యత్తులో అనేక దుష్పరిణామాలకు కారణం అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాల్సిన ఆర్ఎంపి లు పరిధికి మించి వైద్యం చేయడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**ప్రైవేట్ హాస్పిటల్స్‌తో కమిషన్ దందాలు**

రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అత్యధికంగా ప్రైవేట్ ఆస్పత్రులతో పాటు మెడికల్ టర్నోవర్‌కు ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా ఉంది. జిల్లాలో ఉన్న కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులతో పాటుగా ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్స్, పాథాలజీ ల్యాబ్స్‌తో కుమ్మక్కు అయిన మంగపేట మండలంలోని ఆర్ఎంపీలు కమిషన్ దందాలకు తెర లేపారు. ప్రథమ చికిత్సకై వచ్చిన వారికి లేని రోగాలను అంటగట్టి ప్రైవేట్ ఆస్పత్రుల పాలు చేస్తున్నారు. రోగం చిన్నదే అయినా ఆ భయాన్ని పెద్దగా చూపి లక్షల్లో గుంజుతున్నారు. ఒక్కో పేషంట్‌ను రెఫర్ చేస్తే రోగాన్ని బట్టి 40శాతం నుండి 60శాతం కమిషన్ ఆర్ఎంపీలకు ఇస్తూ మరికొందరు పేషెంట్లను తీసుకువచ్చే విధంగా యాజమాన్యాలు ప్రోత్సహిస్తున్నాయి.

**కఠిన చర్యలు అవసరం**

ప్రథమ చికిత్స ముసుగులో అర్హతకు మించిన వైద్యం చేస్తూ యాంటీబయాటిక్స్ స్థిరాయిడ్స్ వంటి వాటిని వాడుతున్న ఆర్ఎంపీల పట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఏదైనా అనర్థం జరిగినప్పుడే మాత్రమే మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లు రైడ్స్ చేస్తున్నారని మిగిలిన సందర్భాలలో కనీసం పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా ఆఫీసర్లు ఇలాంటి శంకర్ దాదా ఎంబీబీఎస్‌లపై ఉక్కుపాదం మోపాలని పలువురు కోరుతున్నారు.

**జిల్లా వైద్యాధికారుల అరకొర దాడులు..**

జిల్లాలో ఫిర్యాదులు అందినప్పుడు జిల్లా వైద్యాధికారులు అప్పుడప్పుడు జిల్లాలోని పలు ఆర్ఎంపీ డాక్టర్ లకు సంబంధించిన ప్రాథమిక చికిత్స కేంద్రాలలో అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా 10 నుంచి 20వేల వరకు మందులను నిల్వ ఉంచిన వాటిని సీజ్ చేసి వారికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు అనంతరం ఆర్ఎంపీ డాక్టర్లు తమకేమీ పట్టనట్లుగా వారి వైద్యం వారి మందులు వారి సంపాదన కొనసాగిస్తూ వారి ప్రాథమిక చికిత్స కేంద్రాలను పెద్ద పెద్ద హాస్పిటల్ లాగా చూపించుకుంటూ మా దగ్గరికి వస్తే చికిత్స వెంటనే నయమవుతుందంటూ రోగులను మోసం చేస్తూ ఆర్థికంగా సంపాదించుకుంటున్నారు.

**ఆర్ఎంపీ, పీఎంపీల వ్యవస్థపై ఫోకస్**

**"టీఎస్ మెడికల్ కౌన్సిల్ హెచ్చరిక "**

నకిలీ వైద్యులపై ఉక్కుపాదం మోపుతామని స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఇదివరకే స్పష్టం చేసింది. ప్రథమ చికిత్స పేరిట విచ్చలవిడిగా యాంటీ బయోటిక్స్,స్టెరాయిడ్స్ ప్రయోగిస్తే నేషనల్ మెడికల్ కమిషన్ యాక్ట్ ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించింది. ఫస్ట్ టైమ్ పట్టు బడితే రూ.5 లక్షల ఫైన్, ఒక సంవత్సరం జైలు శిక్ష ఉంటుందని అదేవిధంగా ప్రభుత్వ అనుమతి లేకుండా ల్యాబ్‌లు ,ఫార్మసీలను నిర్వహిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించింది.

# కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు పోటెత్తిన భక్తులు

- ట్రాఫిక్ జాం,మహాదేవపూర్ నుండి కాళేశ్వరంకు బారులు తీరిన వాహనాలు
- ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు స్వయంగా బైక్ పై రంగంలోకి దిగిన జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ
- కాళేశ్వరంలో వాహనదారుల నుండి వసూలు చేసే టోల్ గేట్ రుసుము రద్దు చేసిన కలెక్టర్
- హర్షం వ్యక్తం చేసిన వాహనదారులు







**కాటారం,మే 17 నవభూమి ప్రతినిధి:** కాళేశ్వరం లో ఈ నెల 26 వ తేదీ వరకు జరుగుతున్న సరస్వతి పుష్కరాలలో శనివారం మూడవ రోజు భక్తజన సందోహంతో కాళేశ్వరం పోటెత్తింది. పుష్కర స్నానం చేసేందుకు భక్తులు దూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున వాహనాల్లో తరలి వచ్చారు మహదేవపూర్ నుండి కాలేశ్వరం వరకు గల 353 జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామైంది. దీంతో ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తన సిబ్బంది తో కలిసి స్వయంగా రంగంలోకి దిగి మోటార్ సైకిల్ పై పర్యటిస్తూ ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. శనివారం,ఆదివారం వారాంతపు సెలవులు కావడంతో భక్తులు పుష్కర స్నానం కోసం పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.పుష్కర స్నానం కోసం శనివారం ఉదయం నుండి వందల సంఖ్యలో వాహనాల లో భక్తులు కాలేశ్వరం కు తరలి వస్తున్నారు.సరస్వతి పుష్కరాల్లో భాగంగా శనివారం ఉదయం కాళేశ్వరము సరస్వతి ఘాట్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సోదరుడు మల్లు ప్రసాద్ తో కలిసి పెద్దలకు పిండప్రదానం నిర్వహించారు.అనంతరం పుష్కర ఘాట్ లో స్నానమాచరించి కాళేశ్వర శివాలయం లో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.డిప్యూటీ సీఎం తో పాటు మంత్రి శ్రీధర్ బాబు,శాసన సభ్యులు మక్కాన్ సింగ్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ లు పాల్గొన్నారు.రాష్ట్ర వ్యవసాయ,జౌళి, చేనేతల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హెలికాప్టర్ ద్వారా కాలేశ్వరం చేరుకొని సరస్వతి ఘాట్ లో పుష్కర స్నానాలు చేశారు. అనంతరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సరస్వతి పుష్కరాల సందర్భంగా కాలేశ్వరం విచ్చేసే భక్తుల వాహనాలకు టోల్గేట్ రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.వాహనాల నుంచి ఎలాంటి టోల్ గేట్ వసూలు చేయొద్దని ఆయన ఆదేశించారు.పుష్కరాలకు వచ్చే భక్తులు కాళేశ్వరంలో టోల్ గేట్ చెల్లించొద్దని సూచించారు. వాహనాలు రద్దీ నియంత్రణకు టోల్ గేట్ రద్దు చేసినట్లు ఆయన వివరించారు.పుష్కరాలు సమయంలో వాహనాల నుండి టోల్గేట్ ఫీజు వసూలు చేయడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి.సాధువులు సన్యాసులమని చెబుతున్న అందర్నీ కిందికి దించేసి బలవంతంగా టోల్గేట్ ఫీజు వసూలు చేయడం విమర్శలకు తావిచ్చింది.ఒక్కో వాహనానికి వంద రూపాయలు వసూలు చేయడం ఎన్నో రోజుల నుండి వాహన దారుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు.ఈ నేపథ్యంలో పుష్కరాలు సందర్భంగా జిల్లా కలెక్టర్ టోల్గేట్ రద్దు చేయడం పట్ల వాహనదారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రాత్రి కురిసిన అకాల వర్షం నేపథ్యం లో ఏర్పడిన పరిస్థితులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే స్వయంగా పర్యవేక్షించారు. రాత్రి నుండే ఇద్దరూ సరస్వతి ఘాట్, టెంట్ సిటీ, స్టాల్స్ వంటి ముఖ్యమైన ప్రాంతాలను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు.వర్షం కారణంగా విద్యుత్తు లో తాత్కాలిక అంతరాయం ఏర్పడిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టి మళ్లీ విద్యుత్ సరఫరా కొనసాగించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు అవసరమైన సహాయ చర్యలు అందిస్తున్నాయి.అధికారులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ సంబంధిత సిబ్బందికి సూచనలు,మార్గదర్శకాలు అందజేస్తున్నారు.

# వరి కొనుగోలు కేంద్రంలో తూకం చేసినప్పుడే తాలు,

# తరుగుతో కలుపుకొని ఎన్ని క్వింటాళ్ల ధాన్యం తూకం చేశారో రైతుకు రశీదు ఇవ్వాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షతన వరి కొనుగోలు, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లుపై సమీక్ష సమావేశం
- అత్యధిక స్థాయిలో ఉత్పత్తి అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు డబ్బులు ఇవ్వడంలో ట్రాన్స్పోర్ట్, మిల్లర్ల సమస్య ఉన్నట్లు స్పష్టమవుతుంది
- మిల్లర్లు వారి మిల్లు వద్ద ఆగి ఉన్న లారీలను ఉదయంలోగా దించుకొని లారీలను పంపించాలి
- లారీలు సకాలంలో అన్లోడ్ కావడం లేదని ఆగ్రహం వ్యక్తం

**వనపర్తి మే (నవభూమి ప్రతినిధి):** వరి కొనుగోలు కేంద్రంలో తూకం చేసినప్పుడే తాలు, తరుగుతో కలుపుకొని ఎన్ని క్వింటాళ్ల ధాన్యం తూకం చేశారో రైతుకు రశీదు ఇవ్వాలని రాష్ట్ర అబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. శనివారం సాయంత్రం వనపర్తి పట్టణంలోని కల్యాణ సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షతన వరి కొనుగోలు, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ గత రబీ సీజన్ లో 90 వేల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం రబీ లో 3.90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి అయినట్లు తెలిపారు. అత్యధిక స్థాయిలో ఉత్పత్తి అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు డబ్బులు ఇవ్వడంలో ట్రాన్స్పోర్ట్, మిల్లర్ల సమస్య ఉన్నట్లు స్పష్టమవుతుందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన తర్వాత సరైన తేమ, తాలు చూసి ఎన్ని క్వింటాళ్ల ధాన్యం ఉందో కొనుగోలు కేంద్రంలోనే రైతుకు రశీదు ఇవ్వాలని అంతే తప్ప రైతు ఎట్టి పరిస్థితుల్లోనూ మిల్లుకు వెళ్లారని ఆదేశించారు. మిల్లర్లు వారి మిల్లు వద్ద ఆగి ఉన్న లారీలను ఉదయం లోగా దించుకొని లారీలను పంపించాలన్నారు. ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ వద్ద ఒక్కొక్కరి దగ్గర 50 లారీలు ఉండాల్సి ఉండగా సరిపడ లేకపోవడంతో రైతులకు ఇబ్బందులు ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా వడ్లు మిల్లు వద్దకు వెళ్లిన తర్వాత తరుగు తీయడానికి ఒప్పుకుంటేనే దించుకుంటామని రైతులకు ఇబ్బందులు పెట్టడంతో లారీలు సకాలంలో అన్లోడ్ కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు చేసిన వడ్లకు ట్రక్ షీట్ నమోదు అయిన దానికి పొంతన లేదని స్పష్టం చేశారు. వరి కొనుగోలు విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యమైన సమీక్ష సమావేశానికి ఐకెపి నిర్వాహకులు, పి.ఏ.సి.ఎస్ నిర్వాహకులు, ఏఈ ఒ లు, కాంట్రాక్టర్లు అందరూ రాకుండా కొందరే రావడం పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షా కాలం వచ్చేస్తుందని రైతులు కష్టపడి పండించిన ధాన్యం వర్షంలో తడిచి నష్టపోకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో పాల్గొన్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ గత సంవత్సరం రబీ సీజన్ లో కొన్న ధాన్యం కంటే ఈసారి రెండు మూడింతలు ఎక్కువ ధాన్యం కొన్నప్పటికి ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. రైతులు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే అని అందుకు కారణం ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు నిబంధనల ప్రకారం లారీలు పెట్టకపోవడమే అని అదే విధంగా మిల్లర్లు తరుగు పేరుతో వడ్లు దించుకోకపోవడమే అని మండిపడ్డారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ కొంతమంది మిల్లర్లు కావాలని తరుగు పేరుతో రైతులకు ఇబ్బందులు పెడుతున్నారని ఇది మంచి పద్దతి కాదని సూచించారు. ఏ రైతు కూడా పొట్టు అమ్ముకొని బతకాలని కోరుకోరని అందువల్ల రైతులకు ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు. రైతు ఎట్టి పరిస్థితుల్లో మిల్లుకు వెళ్ళవద్దని కొనుగోలు కేంద్రంలోనే రసీదు తీసుకోవాలని సూచించారు.

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనేందుకు సిద్ధంగా ఉందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. దేవరకద్ర శాసన సభ్యులు జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వరి కొనుగోలు సజావుగా జరిగి రైతులకు న్యాయం చేసేందుకు అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కొంతమంది మిల్లర్లు మాత్రమే తరుగు పేరుతో ధాన్యం త్వరగా దించుకోవడం లేదని ఇది మంచి పద్దతి కాదని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో 1.76 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు చేసిన వడ్లకు రూ. 274 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. మరో 80 నుంచి లక్ష టన్నుల వడ్లు మార్కెట్ కు వచ్చే అవకాశం ఉందన్నారు. ట్రాన్స్పోర్ట్ అధికారి సహకారంతో 500 లారీలు ధాన్యం సరఫరాకు పెట్టుకోవడం జరిగిందని, రాబోయే 8 రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. ట్రాన్స్పోర్ట్, మిల్లర్ల సమస్య పై అధికారులు దృష్టి సారించే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు.

అనంతరం ఇందిరమ్మ ఇళ్లపై కూడా సమీక్ష నిర్వహిస్తూ మొదటి విడతలో పైలెట్ ప్రాజెక్టుగా 1208 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 116 ఇళ్ళు బేస్మెంట్ వరకు పూర్తి చేయడం వల్ల వాటికి డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.

రెండవ విడతలో నియోజకవర్గానికి 3500 ప్రకారం జిల్లాలో 5825 ఇళ్ళు కట్టడానికి లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. రెండవ విడతలో గ్రామస్థాయిలో దరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. పరిశీలన పూర్తి అయ్యాక ఇంచార్జి మంత్రి ఆమోదం పొందినవి గ్రామ సభలో ప్రచారం చేసి లబ్ధిదారులను ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అనంతరం రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లతో రాజీవ్ యువ వికాసం పై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమోదిని, మాదాపూర్, కొత్తకోట మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్ లు, డీఆర్డిఒ ఉమాదేవి, హౌసింగ్ పిడి పర్వతాలు, తహసిల్దార్, ఎంపీడీఓ లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, మిల్లర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యమైన సమీక్ష

వర్షా కాలం వచ్చేస్తుందని రైతులు కష్టపడి పండించిన ధాన్యం వర్షంలో తడిచి నష్టపోకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశం

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనేందుకు సిద్ధంగా ఉందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా

రాష్ట్ర అబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

గత సంవత్సరం రబీ సీజన్ లో కొన్న ధాన్యం కంటే ఈసారి రెండు మూడింతలు ఎక్కువ ధాన్యం కొన్నప్పటికి ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు

నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి

కొంతమంది మిల్లర్లు కావాలని తరుగు పేరుతో రైతులకు ఇబ్బందులు పెడుతున్నారని ఇది మంచి పద్దతి కాదు

స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి

వరి కొనుగోలు సజావుగా జరిగి రైతులకు న్యాయం చేసేందుకు అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నాం

దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి

ఇప్పటి వరకు జిల్లాలో 1.76 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు

కొనుగోలు చేసిన వడ్లకు రూ. 274 కోట్లు రైతుల ఖాతాల్లో జమ

మరో 80 నుంచి లక్ష టన్నుల వడ్లు మార్కెట్ కు వచ్చే అవకాశం ఉంది

రాబోయే 8 రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

















# సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయ భవనాన్ని పున: ప్రారంభించిన వనపర్తి శాసనసభ్యులు

- ఎస్పీ చొరవతో వినియోగంలోకి తెచ్చిన డిఎస్పీ కార్యాలయ భవనం
- సొంతభవనం లేక గతంలో ఇబ్బందులు
- ఎస్పీని ఘనంగా సన్మానించిన శాసనసభ్యులు, కలెక్టర్
- శాంతి భద్రతలు బాగుండాలంటే పోలీస్ శాఖకు మౌలిక సదుపాయాలు బాగుండాలి
- వనపర్తి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచేందుకు పోలీస్ శాఖకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం
- ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో డీఎస్పీ కార్యాలయాన్ని మరమ్మతులు
- భవనం మరమతులు చేయించేందుకు నిధులు మంజూరు చేసిన కలెక్టర్‌కు అభినందనలు
- వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి

**వనపర్తి మే (నవభూమి ప్రతినిధి):** శాంతి భద్రతల పరిరక్షణలో వనపర్తి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచేందుకు పోలీస్ శాఖకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చొరవతో తీసుకొని పూర్వ డీఎస్పీ శాశ్వత కార్యాలయ భవనం శిథిల వ్యవస్థలో ఉన్న విషయం తెలుసుకొని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సమన్వయంతో నిధుల మంజూరు చేయించి ఇవ్వగా డీఎస్పీ వెంకటేశ్వరరావు పనులు మొదలుపెట్టగా పనులు పూర్తి కావడానికి మరికొంత పైకం అవసరం కాక ఇతర అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి సేకరించి భవనాన్ని కావాల్సిన మరమ్మత్తులన్నీ పూర్తి చేయించి, సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం పాత భవనాన్ని త్యాధునిక హంగులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన భవనాన్ని మరమ్మతులు పూర్తి చేసిన సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయాన్ని శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ గార్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు బాగుండాలంటే పోలీస్ శాఖకు మౌలిక సదుపాయాలు బాగుండాలని అందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. శాంతి భద్రతలు, ఫ్రెండ్లీ పోలీస్ విషయంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో వనపర్తి జిల్లాను అగ్రస్థానంలో ఉంచాల్సిన బాధ్యత పోలీసు అధికారులపై ఉందని అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో డీఎస్పీ కార్యాలయాన్ని మరమ్మత్తులు చేయించి శనివారం పునఃప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. భవనం మరమత్తులు చేయించేందుకు నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. వనపర్తి పట్టణానికి, మండలాలకు పోలీస్ శాఖకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చుకునేందుకు తన స్వంత నిధుల నుండి రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలో కొత్తగా మూడు మండలాల్లో కొత్త తహసిల్దార్ కార్యాలయాలు ఒక్కోటి రూ. 32 లక్షల వ్యయంతో నిర్మించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, సంబంధిత మండలాల్లో పోలీస్టేషన్ కొత్త భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పట్టణంలో ఒక సర్కిల్ కార్యాలయం, మరో ఎస్. హెచ్. ఒ మంజూరు కు సైతం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం పట్టణంలో ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటే బాగుంటుందని, జిల్లా ఎస్పీ, డీఎస్పీ చొరవ చూపడం వల్ల నిధులు మంజూరు చేయడంతో మరమ్మత్తులు చేయించి నేడు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, ప్రభుత్వం నుండి అద్దె చెల్లించే బాధ కూడా తప్పిందని అన్నారు. అదేవిధంగా పోలీస్ శాఖకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ జిల్లా యంత్రాంగం, రాజకీయ నాయకులతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో ప్రజలకు శాంతి భద్రతల విషయంలో రాజీలేని కృషి చేస్తున్నామని అన్నారు. ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి వనపర్తి జిల్లాకు మంచిపేరు తెస్తామని హామీనిచ్చారు. ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతి భద్రతల విషయంలో తన పోలీస్ అధికారులు ఒళ్ళు దాచుకోకుండా పనిచేస్తారని కొనియాడారు. పోలీస్ శాఖకు అండగా నిలుస్తున్న జిల్లా కలెక్టర్, శాసన సభ్యులకు ఎస్పీ గారు ధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందు శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కలిసి డీఎస్పీ వెంకటేశ్వర రావును గౌరవ ప్రదంగా తన కుర్చీలో కూర్చోబెట్టారు. డిఎస్పీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. డిఎస్పీ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ప్రత్యేక చొరవతో చూపిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ని ఎమ్మెల్యే, కలెక్టర్ లు శాలువాతో సన్మానించారు. డిఎస్పీ కార్యాలయం అందుబాటులోకి తీసుకురావడానికి సర్వ చూపిన ఎస్పీ ని పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, హెూమ్ గార్డ్ సిబ్బంది, తమ సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పీ ఉమామహేశ్వరరావు, వనపర్తి సిఐ కృష్ణయ్య, కొత్తకోట సిఐ రాంబాబు, ఆత్మకూరు సిఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి తహసీల్దార్ రమేష్ రెడ్డి, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై జెలందర్ రెడ్డి, జిల్లాలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


























# ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

## విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ యెదుల రవి గౌడ్‌ను సస్పెండ్ చేయిస్తా?

## ట్రాఫిక్ కానిస్టేబుల్ యెదుల రవి గౌడ్‌ను రథలవత్ మైబూసి బెదిరింపు?

## వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్

**వనపర్తి మే (నవభూమి ప్రతినిధి):** శుక్రవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో బస్‌స్టాండ్ ట్రాఫిక్ పాయింట్ వద్ద విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ యెదుల రవి గౌడ్‌ను రథలవత్ మైబూసి అనే వ్యక్తి దుర్భాషలాడి, విధులకు ఆటంకం కలిగించాడు. నంబర్ ప్లేట్ లేని బైక్‌పై ఫోన్‌లో మాట్లాడుతూ వెళ్తున్న మైబూసిని ఆపినందున అతడు కానిస్టేబుల్‌తో వాగ్వాదానికి దిగాడు."నీవు బస్‌స్టాండ్ వద్ద ఎందుకు ఉన్నావు? మైన్‌రోడ్ మీద డ్యూటీ చేయాలి" అని ప్రశ్నిస్తూ, "రేపు నిన్న సస్పెండ్ చేయిస్తాను" అని బెదిరించాడు. దీంతో ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించినందుకు రథలవత్ మైబూసిపై కేసు నమోదు చేయడం జరిగింది వనపర్తి టౌన్ ఎస్సై హరిప్రసాద్ తెలిపారు. ఎవరైనా డ్యూటీ లో ఉన్న అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తే చట్ట రీత్యా చర్య తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# మంత్రి చొరవతో రిజర్వాయర్ బోర్ పంపు నుంచి కల్వరాల గ్రామానికి తాగునీరు




**వీపనగండ్ల మే 18 నవభూమి -** వీపనగండ్ల మండల కల్వరాల గ్రామంలో గత కొంతకాలం ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న సందర్భంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావు గ్రామంలో ఉండే పరిస్థితులను దృష్టికి తీసుకువెళ్లి వివరించగా వెంటనే మంత్రి జూపల్లి స్పందించి పంపు బోరు మోటర్ ఏర్పాటు చేయించి రిజర్వాయర్లు మంచినీల బోరు దించి ప్రజలకు తాగునీరు అందించే విధంగా ఏర్పాటు చేసిన నాయకులు, అలాగే గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,,, మంత్రి జూపల్లి కృష్ణారావు అడగగానే మా గ్రామ సమస్య తీర్చినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చక్రా వెంకటేష్ జి వెంకట రాజయ్య రమేష్ గౌడ్ సురేష్ మద్దిలేటి వడ్డే అంజి రాజయ్య మీనిగా వెంకట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు పంచాయతీ సెక్రెటరీ నాగరాజు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా రామిల్ల శ్రీనివాస్



**రామకృష్ణాపూర్- నవభూమి-** పట్టణంలోని క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ 259/19 నూతన అధ్యక్షులుగా రామిళ్ళ శ్రీనివాస్ ను ఎన్నుకున్నారని శనివారం ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.క్లబ్ లో ఇటీవల జరిగిన కొన్ని పరిణామాల వల్ల గతం లోని అధ్యక్షుడిని తొలగించిన విషయం దృష్ట్యా నూతన అధ్యక్షుడిని ఎన్నుకున్నారని తెలిపారు. ఈ మేరకు స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాలు, ప్రభుత్వ అధికారులు, పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పరికిపండ్ల రాజు, ఉపాధ్యక్షులు తూముల భవిష్యత్ ప్రచార కార్యదర్శి రామిడి సాయిసృజన్, సంయుక్త కార్యదర్శి పోలుదాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు

# యువత ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధిపై దృష్టి సాధించాలి

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి మే (నవభూమి ప్రతినిధి):** యువత ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగ పరుచుకుంటూనే స్వయం ఉపాధిపై దృష్టి సారిస్తే భవిష్యత్తు బాగుంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణం జంగిడిపురంలో పామిరెడ్డిపల్లి గ్రామ యువకుడు పానుగంటి భాస్కర్ ఏర్పాటు చేసుకున్న "టీ స్టాల్ "ను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శనివారం ప్రారంభించారు. యువకులు స్వయం ఉపాధి పై దృష్టి సారించి సన్మార్గంలో నడిస్తూ తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండాలని టీ స్టాల్ ఏర్పాటు చేసుకున్న భాస్కర్ తో పాటు పలువురు యువకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్లు, లక్కాకుల సతీష్, పామిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలం, తిక్కన్న, మణిగిల్ల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చిన్నరాయిగూడెం సమ్మక్క సారక్క ఇసుక సొసైటీ ఎన్నిక





**మణుగూరు మే 17 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం చిన్నరాయిగూడెం గ్రామంలో డిసిఓ కార్యాలయం నుండి డి.రాజు అసిస్టెంట్ రిజిస్ట్రార్, ఎ ఎస్ ఆర్ హనుమాన్ సీనియర్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో సొసైటీ సభ్యుల మధ్య అడ్ హాక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో 154 మంది సొసైటీ సభ్యుల నుండి సమ్మక్క సారక్క ఇసుక ట్రైబల్ సొసైటీ బైలా ప్రకారం ముగ్గురు కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడాలి. కానీ రెండు వర్గాల నుండి నలుగురు పోటీకి రావడంతో ఎన్నిక అనివార్యమైంది. ముగ్గురు సభ్యులకి 109 మంది ఏకగ్రీవంగా, ఒక సభ్యురాలికి ఏ విధమైన మద్దతు లభించకపోవడంతో సొసైటీ సభ్యులు ప్రతిపాదించిన ఆ ముగ్గురిని అధికారులు ఏకగ్రీవంగా అడ్ హాక్ కమిటీ సభ్యులుగా సొసైటీ సభ్యుల మధ్యలో సంతకాల సేకరణతో తీర్మానించారు. పూర్తిగా పారదర్శకంగా జరిగిన ఈ ఎన్నిక ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై మనీషా తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏదైనా విషయంపై రిపోర్టు కోరుతూ కొంతమంది అధికారులతో ఏర్పాటు చేసే ప్యానెల్‌నే అడ్ హాక్ కమిటీ అంటారు. ఏదైనా అంశంపై తుది రిపోర్టు సమర్పించడంతో అడ్ హాక్ కమిటీ పని పూర్తవుతుంది. అంటే తాత్కాలిక కమిటీ అని అర్థం చేసుకోవాలి. ఈ కమిటీ సమ్మక్క సారక్క ఇసుక ట్రైబల్ సొసైటీ బైలా ప్రకారం నెల రోజులు ఉంటుంది. ఈ నెల రోజుల్లోపు ఈ ముగ్గురు సభ్యులు ఎలక్షన్ పెట్టి పూర్తి సొసైటీ సభ్యులను ఎన్నుకుంటారని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# నూతన డిఎస్పీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## డిఎస్పీ వెంకటేశ్వర్ రావును శాలువాతో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వనపర్తి మే (నవభూమి ప్రతినిధి):** వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం నూతన డిఎస్పీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని డిఎస్పీ వెంకటేశ్వర్ రావును కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, జిల్లా మాజీ యువజన సంఘం అధ్యక్షులు గంధం రంజిత్ కుమార్, రాంపురం సత్యరెడ్డి, నాగసానిపల్లి వెంకటరెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# అందరం కలిసి పోరాడితేనే దేనినైనా సాధించవచ్చు

## డబుల్ బెడ్రూం కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు సర్దార్ ఖాన్






**వనపర్తి మే (నవభూమి ప్రతినిధి):** కలిసి మెలిసి ఉండి పోరాడితేనే దేనినైనా సాధించవచ్చని డబుల్ బెడ్రూం కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు సర్దార్ ఖాన్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న ఆదర్శనగర్ డబుల్ బెడ్రూం కాలనీ అసోసియేషన్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ఎన్నో సమస్యలు ఉండేవని, ఐకమత్యంతో పోరాడి ఒక్కొక్కటి సాధించుకుంటూ వస్తున్నామన్నారు. కాలనీలో వీధిలైట్లు, సీసీ రోడ్లు సాధించుకున్నామని, మంచినీటి సమస్యను కొంతమేరకు పరిష్కరించుకున్నామని ఆయన చెప్పారు. ఇంకా మిగిలి ఉన్న సమస్యలను పరిష్కరించుకొని రాష్ట్రంలోనే ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుకుందామని చెప్పారు. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం, సమావేశాలు నిర్వహించుకునేందుకు కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. భవిష్యత్తులో కూడా కాలనీవాసులు అసోసియేషన్ కు మద్దతు తెలిపి సమస్యల పరిష్కారం కోసం సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మండ్ల రాజు, గోపాలకృష్ణ, గద్వాల సాయిలీల, జర్నలిస్ట్ నిరంజన్, ఎండి. జమీర్, విష్ణు సాగర్, ఎండి. అన్వర్, తిరుపతయ్య, సుధాకర్ రెడ్డి, మోహన్, బి.వెంకటేష్, జమ్ములమ్మ, లక్ష్మీ దేవమ్మ, సురేంద్ర బాబు, వినోద్, కాలనీవాసులు శత్రు నాయక్, రవికుమార్ చారి, మోషిన్ పాల్గొన్నారు.

